
# 13. ద్విత్వాక్షరాలు

**క – ్క** | **గ – ్గ**



ముక్కు



ముగ్గు

| | | | |
|---|---|---|---|
| అక్క | తక్కెడ | బొగ్గు | గుగ్గిళ్ళు |
| రెక్క | బొక్కెన | మొగ్గ | మగ్గము |
| తొక్క | చక్కెర | దగ్గు | దగ్గర |

**నక్క ఊళ వేయును.**

**అక్క ముగ్గులు వేసింది.**

**కింది చిత్రాలలోని అక్షరాలతో పదాలు రాయండి.**




______
______
______
______
______




______
______
______
______
______

- **మీకు తెలిసిన మరికొన్ని అర్థవంతమైన పదాలను రాయండి.**
  ఉదా: **పాప**, ______ , ______ , ______

- **కింది నీతి వాక్యాలను చదవండి.**
  **చూచి గుండ్రంగా రాయండి.**



1. తల్లిదండ్రులను పూజించుము.
2. చేసిన మేలు మరువకుము.
3. గురువులను గౌరవించుము.
4. దురాశ దుఃఖమునకు చేటు.

# చ – చ




నిచ్చెన

| | |
|---|---|
| గిచ్చు | అచ్చులు |
| చిచ్చు | కుచ్చులు |
| మచ్చ | పచ్చడి |

**తెలుగు భాషకు అచ్చులు పదహారు.**

# జ – జ



గజ్జెలు


| | |
|---|---|
| బజ్జీ | సజ్జలు |
| గుజ్జు | మజ్జిగ |
| బొజ్జ | బెజ్జము |

**బుజ్జి జడ కుచ్చులు వేసుకుంది.**

**చిత్రాలను చూసి పదాలు రాయండి.**




సజ్జ చేను



________



బొ – – క్క



________

**వచనాలు :**

1. రాము బంతిని విసిరెను.
2. అమల ముగ్గు వేసింది.
3. రాము బంతులు విసిరాడు.
4. అమల ముగ్గులు వేసింది.

ఉపా : వనజా! నల్ల బల్లపై రాసిన మొదటి రెండు వాక్యాలు చదువు.

వనజ : (1) రాము బంతిని విసిరెను. (2) అమల ముగ్గు వేసింది.

ఉదా : ఏమని అర్థం చేసుకున్నారు ?

వనజ : పై వాక్యాలలో బంతి, ముగ్గు అను పదాలు ఒకే సంఖ్యను బోధించుచున్నవి.

ఉపా : అవును బంతి ---- అంటే'ఒక బంతి' ముగ్గు --- అంటే 'ఒక ముగ్గు' పై వాక్యాలలో బంతి, ముగ్గు అను పదాలు ఒక వస్తువును సూచించుచున్నాయి. కావున ఒక వస్తువును సూచించు పదాలను 'ఏకవచనము' అందురు.

ఉపా : కరుణా! నువ్వు నల్లబల్లపై రాసిన 3, 4 వాక్యాలు చదువు.

వనజ : (1) రాము బంతులు విసిరాడు. (2) అమల ముగ్గులు వేసింది.

ఉపా : ఏమని అర్థం చేసుకున్నారు ?

వనజ : పైన వాక్యాలలోని 'బంతులు, ముగ్గులు' అను పదాలు ఒకటికన్నా ఎక్కువ వస్తువులను సూచించుచున్నాయి.

ఉపా : ఇలా ఒకటి కన్నా ఎక్కువ వస్తువులను సూచించు పదాలను 'బహువచనము' అంటారు.

## ట – ట




పిట్ట

| | |
|---|---|
| చెట్టు | రొట్టెలు |
| పెట్టె | చుట్టము |
| పుట్ట | కట్టెలు |
| అట్ట | తట్టలు |

**మా ఇంటికి చుట్టాలు వచ్చారు.**

## డ – డ



లడ్డు

| | |
|---|---|
| బిడ్డ | గడ్డము |
| గడ్డి | అడ్డము |
| దుడ్డు | ఖడ్డీలు |
| తెడ్డు | వడ్డన |

**లడ్డూలు అట్ట పెట్టెలో పెట్టారు.**

- **ఇచ్చిన అక్షరాలతో పదాలను పూరించండి.**

(ట్ట, ట్టె, ట్టా, డ్డూ, డ్డు, డ్డి)

(1) ప ____ లు (2) క ____ లు (3) త ____ లు

(4) ల ____ లు (5) జి ____ (6) గ ____

- **కింది పట్టికను పూరించండి.**

| ఏకవచనము | బహువచనము |
|---|---|
| మగ్గము | మగ్గములు |
| | తొక్కలు |
| బజ్జీ | |
| | గజ్జెలు |
| రొట్టె | |
| | పాటలు |



## త – ్త




కత్తెర

| | |
|---|---|
| ఎత్తు | విత్తులు |
| కొత్త | గిత్తలు |
| నత్త | బెత్తము |

**చిత్తుకాగితాలు చెత్తబుట్టలో వేయండి.**

## ద – ్ద



అద్దము

| | |
|---|---|
| ఎద్దు | ఇద్దరు |
| మిద్దె | మద్దెల |
| గద్ద | దుద్దులు |

**పెద్దల సుద్దులు చద్దిమూటలు.**

- ఖాళీలను **త్తు, ద్ద, ద్దె, త్తు** లతో పూరించండి.

(1) బె ____ ము (2) మ ____ ల (3) వి ____ లు (4) అ ____ ము

(5) గి ____ లు (6) ఇ ____ రు (7) చి ____ (8) దు ____ లు

**వాచకములు :**


ఉపా : డేవిడ్! నల్లబల్లపై రాసిన మొదటి వరుసలోని పదాలను చదువు.

డేవిడ్ : అన్న, రాజు, సలీమ్, బాలుడు.

ఉపా : మీరేమి గమనించారో చెప్పండి.

డేవిడ్ : ఇవన్నీ పురుషులను తెలియచేస్తున్నాయి.

ఉపా : అవును. వాటిని మహద్వాచకములు అని అంటారు. ఇప్పుడు రెండవ వరుసలోని పదాలను చదువు.




డేవిడ్ : గిరిజ, పిన్ని, ఆమె, బాలిక.

ఉపా : మీరేమి గమనించారో చెప్పండి.

డేవిడ్ : ఇవన్నీ స్త్రీలను తెలియచేస్తున్నాయి.

ఉపా : అవును, ఇవి స్త్రీ వాచక పదాలు. స్త్రీ వాచక పదాలను సూచించు వీటిని 'మహతీ వాచకములు' అని అంటారు. వాణీ! ఇప్పుడు మూడవ వరుసలోని పదాలను చదువు.

డేవిడ్ : పిట్ట, చెట్టు, కుర్చీ, బల్ల.

ఉదా : ఇవి పశుపక్ష్యాదులు, జడములను (కదలనివి) తెలియచేస్తున్నాయి. ఇటువంటి వాటిని 'అమహద్వాచకములు' అని అంటారు.

## న – ్న




కన్ను

| | |
|---|---|
| అన్న | అన్నము |
| గిన్నె | వెన్నెల |
| పిన్ని | సన్నాయి |
| వెన్న | కన్నము |

**అన్ని దానాలలో అన్నదానం మిన్న.**

## ప – ్ప



చిప్ప

| | |
|---|---|
| పప్పు | చెప్పులు |
| దుప్పి | దుప్పటి |
| తప్పు | కప్పలు |
| కొప్పు | నిప్పులు |

**ఆడిన మాట తప్పవద్దు.**

- **గడినుడిలో దాగిన పదాలు రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| క | య | ప | మ | లు |
| వ | న్ను | త | ప్పు | జ |
| సు | ల | చె | వ | టె |
| క | న్న | ము | క | ప్ప |
| అ | క్ష | ము | పు | దు |

ఉదా : కన్ను

____________

____________

____________

____________

____________




- **కింది పదాలను చదివి సరియైన గడిలో రాయండి.**

(నాన్న, చిలుక, పెట్టె, సీత, ఆమె, బాలిక, అబ్బాయి, పిట్ట, పిచ్చుక, అమ్మాయి, గోపాలుడు, వాడు)

| మహద్వాచకము | మహతీవాచకము | అమహద్వాచకము |
|---|---|---|
| నాన్న | సీత | చిలుక |
| | | |

## బ – ్బ



మబ్బు

| | |
|---|---|
| దెబ్బ | సుబ్బులు |
| సబ్బు | అబ్బాయి |
| డబ్బా | కొబ్బరి |
| దిబ్బ | రబ్బరు |

**అబ్బాయి బెబ్బులి చూశాడు.**

## మ – ్మ



కొమ్ములు


| | |
|---|---|
| అమ్మ | అమ్మాయి |
| నిమ్మ | తమ్ముడు |
| సొమ్ము | అమ్మమ్మ |
| బొమ్మ | తుమ్మెద |

**అమ్మమ్మ బొమ్మలు కొన్నది.**

### గడినుడిలోని పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| | రు | |
| స | బ్బు | జ |
| | మ | |

______
______
______
______
______






______
______
______
______
______

**విరామ చిహ్నాలు :**

1. వనజ పాట పాడింది.
2. రాము ఆట ఆడాడు.
3. వనజ పాట పాడి, ఇంటికి వెళ్ళింది.

ఉపా : వాక్యాలను చదవండి. ఏమి గమనించారో చెప్పండి.

విద్యా : వనజ పాట పాడింది. రాము ఆట ఆడాడు.

పై వాక్యాలు పూర్తి అర్థమును తెలియజేస్తున్నాయి. వాటి చివర బిందువు వుంది.


ఉపా : వాక్యము పూర్తి అయింది కావున వాక్యము చివర '.' పెట్టబడింది. దీనిని 'వాక్యాంత బిందువు' అంటారు. ఇప్పుడు కింది వాక్యము చదివి ఏమి గమనించారో చెప్పండి.

విద్యా : వనజపాట పాడి, ఇంటికి వెళ్ళింది.

వనజ పాటపాడి తరువాత కొంచెం ఆగి మిగిలింది చదివాము.

ఉపా : ఆగి చదవ వలసిన చోట పెట్టే గుర్తు ',' దీనినే స్వల్ప విరామం అంటారు.

## య – ్య



చెయ్యి

| | |
|---|---|
| పొయ్యి | తాతయ్య |
| అయ్య | అత్తయ్య |
| నుయ్యి | బియ్యము |
| గొయ్యి | నెయ్యము |

**కయ్యము కన్న నెయ్యము మిన్న.**

## ర – ్ర




తొర్ర

| | |
|---|---|
| మర్రి | కర్రలు |
| గుర్రము | బుర్రలు |
| కర్రి | గొర్రెలు |
| వెర్రి | కర్రలు |

**చెట్టు తొర్రలో బుర్రు పిట్ట.**

- **గీతగీసిన అక్షరాలు సరి చేసి రాద్దాం.**

| | | |
|---|---|---|
| కొ<u>య</u> | – | కొ<u>య్య</u> |
| గొ<u>రె</u> | – | గొ___ |
| నె<u>యి</u> | – | నె___ |
| బు<u>రు</u> పిట్ట | – | బు___పిట్ట |
| తు<u>రు</u> మంది | – | తు___మంది |




ఉ.సూ: ఇటువంటి నినాదాలను తయారు చేయించండి.


- **కింది వాక్యాలు చదివి సరియైన విరామ చిహ్నాలు పెట్టండి.**

ఉదా : బంతి గోడకు తగిలి, కింద పడింది.

1. అమ్మమ్మ బొమ్మలు కొన్నది
2. అభిషేక్ ఓడిపోయానని కోపంతో ఆడనన్నాడు
3. జానకి ఇంటి పని చేసి ఆడుకుంటుంది
4. పావురం పైకి ఎగిరింది



## ల – ౢ




అల్లము

వల్లి
నల్లి
బల్లి
చెల్లి

నల్లేరు
మల్లెలు
పల్లీలు
అల్లరి

**తల్లి చెల్లికి మల్లెలు పెట్టింది.**

## వ – ్వ



గవ్వలు

చువ్వ
బువ్వ
అవ్వ
నవ్వు

దువ్వెన
మువ్వలు
నవ్వులు
కొవ్వూరు

**జిల్లేడు పువ్వు తెల్లగా ఉంటుంది.**

- **అక్షరాలు సవరించి అర్థవంతమైన పదం రాయండి.**

(1) లుల్లెమ = ______ (2) అరిల్ల = ______ (3) ల్లిచె = ______

(4) జిడుల్లే = ______ (5) నులువ్వు = ______ (6) దునవ్వె = ______

**విరామచిహ్నాలు**

అబ్బో ! ఎంత పెద్ద గాలిపటం.
అమ్మా! వస్తున్నా.
నీ పేరేమిటి ?
నిన్న ఎక్కడికి వెళ్ళావు ?

ఉపా : నల్లబల్లపై రాసిన వాక్యాలు చదవండి

విద్యా : అబ్బో! ఎంత పెద్ద గాలిపటం. అమ్మా! వస్తున్నా.

ఉపా : పైవాక్యమందలి '!' గుర్తును ఆశ్చర్యార్థకం అంటారు.
ఈ చిహ్నమును ఆశ్చర్యము, విచారము సంబోధనను తెలుపు సందర్భములందు వాడతారు.
ఇప్పుడు తరువాతి వాక్యాలు చదవండి. వాటి చివర ఏ చిహ్నం ఉందో చెప్పండి?

విద్యా : నీ పేరేమిటి? నిన్న ఎక్కడికి ఎళ్ళావు ? వీటి చివర కొత్త గుర్తు వుంది.

ఉపా : పై వాక్యము చివర ఉన్న గుర్తును 'ప్రశ్నార్థక చిహ్నము '?' అంటారు.

- కింది వాక్యాలు చదివి సరియైన విరామచిహ్నాలను పెట్టండి.

ఉదా : ఆహా! ఏమిటా రుచి. (?/!/.)

1. శభాష్ నీవు చక్కగా పాడావు (?/!/.)
2. మీది ఏ ఊరు (?/!/.)
3. అయ్యో ఆ పాపకు దెబ్బ తగిలింది (?/!/.)
4. నీవు ఎందుకు రాలేదు (?/!/.)



## శ – ్శ




నిశ్శబ్దము

నిశ్శేషం
శునశ్శేపుడు

నిశ్శబ్దముగా ఉండవలెను.

## స – ్స




ధనుస్సు

| | |
|---|---|
| బస్సు | శిరస్సు |
| లెస్స | సరస్సు |
| తేజస్సు | తపస్సు |

దేశభాషలందు తెలుగు లెస్స.

## ళ – ్ళ



మొసళ్ళు

| | | |
|---|---|---|
| కళ్ళు | | పళ్ళెము |
| కాళ్ళు | గుఱ్ఱపు కళ్ళెము. | గొళ్ళెము |
| గోళ్ళు | వెండి పళ్ళెము. | కళ్ళెము |

సరియైన అక్షరాలతో పదాన్ని పూరించండి. (స్సు, ళ్ళు, శ్శే, ళ్ళా, స్స, ళ్ళె)

1. శున______పుడు　　2. తప______　　3. లె______
4. గో______　　5. ప____ము　　6. బ____రి